# తెలుగుజాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

**పాలకుడంటే ప్రజలకు సేవకుడని చాటిచెప్పిన నాయకుడు | 101వ జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళులు**

అమరావతి: తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని టీడీపీ అధినేత చంద్రబాబు కొనియాడారు. టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం చంద్రబాబు నివాళులర్పించారు. అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకుందామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధి, పాలనా సంస్కరణలకూ బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పని చేసి అన్ని వర్గాలకు ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం,తెలుగుజాతి వైభవం కోసం ఎన్టీఆర్ తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందామని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.


ఎక్స్‌లో చంద్రబాబు షేర్ చేసిన ఫొటో

### తెలుగుజాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్: లోకేష్

అమరావతి: తెలుగుజాతి కీర్తి కిరీటం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహా నాయకుడిని స్మరిస్తూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. తాత ఎన్టీఆర్ తనకు నిత్యస్ఫూర్తి అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనే తెలుగుదేశం పార్టీ అజెండా అని లోకేష్ పేర్కొన్నారు.



## తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

- ఆయన కలలు కన్న సమాజం కోసం నిరంతరం పని చేస్తాం
- ప్రధాని మోదీ నివాళులు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడ్ని స్మరించుకుంటున్నాం. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక, తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఆయ న చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ఆయన పోషించిన పాత్రల ను, ఆయన నాయకత్వ పటిమను అభిమా నులు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలు కన్న సమాజం కోసం మేం నిరంతరం పనిచేస్తాం.. అని మోదీ ట్వీట్ చేశారు.



### కలిసి పనిచేద్దాం

*- ప్రధాని మోదీ ట్వీట్‌కు చంద్రబాబు స్పందన*

దివంగత నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదిక గా నివాళులు అర్పిస్తూ ఎన్టీఆర్ కలలు కన్న సమాజం కోసం నిరంతరం పనిచేస్తాం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ట్వీట్‌పై టీడీపీ అధినేత, ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత చంద్రబాబు స్పందించారు. నిజంగా... ఎన్టీఆర్ తెర మీద, తెర వెలుపల ఓ లెజెండ్. ప్రజా కేంద్రక పాలన, సంక్షేమం కోసం పోరాడేం దుకు ఆయన ఓ ప్రేరణగా నిలుస్తారు. ఆయన నిస్వార్థ ప్రజాసేవ స్ఫూర్తి చిరస్థాయిగా మన హృదయాల్లో ఉండిపోతుంది, మన మార్గాలను ప్రకాశవంతం చేస్తుంది.ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనం తప్పకుండా కలిసి పనిచేద్దాం.. అంటూ చంద్రబాబు ట్వీట్ ద్వారా బదులిచ్చారు.

### ఎన్టీఆర్ గొప్ప సంస్కరణ వాది: వెంకయ్య నాయుడు



అమరావతి: దివంగత ఎన్టీ రామారావు గొప్ప సంస్కరణవాది అని, రాజకీయాల్లో నవశకానికి నాంది పలికారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పించారు. పురాణ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన మహానటుడని కొనియాడారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడు అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి నవశకానికి బాటలు వేశారని చెప్పారు. దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని, నిరంకుశ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచారని ఎన్టీఆర్ ను కొనియాడారు.

### ఎన్టీఆర్ శైలి అజరామరం: పవన్



అమరావతి: సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ శైలి అజరామరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. 'తెలుగు నుడికారానికి, తెలుగు నేలకు, తెలుగు జాతికి మరింత సొబగులు అద్దినవారిలో మన ఎన్టీఆర్ ఒకరని తెలుగువారు గర్వంగా చెప్పుకోవచ్చు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా అంజలి ఘటిస్తున్నాను. ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలు, రూ.2కే కిలో బియ్యం చిరస్థాయిగా నిలిచిపోయాయి" అని పవన్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

### ఎన్టీఆర్... తెలుగుజాతి చిహ్నం: రేవంత్‌రెడ్డి



దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు నివాళులర్పించారు.ఎన్టీఆర్ తెలుగుజాతి చిహ్నం. ఆమహనీయుడి 101జయంతి సందర్భంగా ఘన నివాళి..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

### కిషన్‌రెడ్డి నివాళి

ప్రముఖ చలనచిత్ర నటులు, నటరత్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘననివాళులు అర్పిస్తున్నానంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ట్వీట్ చేశారు.


ఎక్స్‌లో చిరంజీవి షేర్ చేసిన ఫొటో

## ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: చిరంజీవి

టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్‌టీఆర్ 101వ జయంతి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి నివాళులర్పించారు. ఎన్‌టీఆర్‌ను స్మరించుకుంటూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా చిరంజీవి స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిరు.. ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితమని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుని ఈ రోజు గుర్తుచేసుకుంటూ.. వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగువారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నానంటూ చిరు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## నటనకు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్: బాలకృష్ణ

హైదరాబాద్: ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో ఆయన తనయుడు, హిందూపూర్ ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య ప్రజల్లో కూడా రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ మొదట చదువుకే ప్రాధాన్యత ఇచ్చారని, ఆ తర్వాత చిత్రరంగంలోకి వచ్చారన్నారు. ఆయన అంటే నవరసాలకు అలంకారం అని అన్నారు. నటనకు విశ్వవిద్యాలయం అని కొనియాడారు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతున్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక వైద్యులు, న్యాయవాదులు, అభిమానులైన ఎందరో సామాన్యులను రాజకీయాల్లోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారన్నారు. ఆయన తీసుకొచ్చిన పథకాలనే నేటికీ అందరూ అవలంబిస్తున్నారని ఈ సందర్భంగా బాలకృష్ణ గుర్తు చేశారు.



## కీలకమైన ఈవీఎం ఓట్లు, వీవీ ప్యాట్ల లెక్కింపు

# కౌంటింగ్ ఏజెంట్ల గురుతర బాధ్యతలు

రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన ఎన్నికల ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన పలు ప్రధాన విషయాలపై సోమవారం నుంచి శిక్షణ ఇస్తోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి, లోక్‌సభ నియోజకవర్గానికి ఒక్కొక్కరు చొప్పున ప్రధాన ఎన్నికల ఏజెంట్లు ఉంటారు. అభ్యర్థుల తరపున ఓట్ల లెక్కింపునకు సంబంధించిన పలు విషయాలను సమన్వయం చేసి ప్రతి ఓటు కేంద్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల మేరకు లెక్కించేలా చూడటం వీరి బాధ్యత.

సోమవారం నాటి చైతన్యరథం సంచికలో కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు సంబంధించిన విధి విధానాల గురించి సమాచారం అందించటం జరిగింది. ఈ సంచికలో ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు, కౌంటింగ్‌లో ఎదురయ్యే సమస్యలు, ఫలితాల నమోదు మరియు పరిశీలన, వీవీ ప్యాట్ల లెక్కింపు, రీకౌంటింగ్‌కు సంబంధించిన విధి విధానాల గురించి తెలియజేయబడుతుంది.

- ఈవీఎంలో పోలైన ఓట్లు, ఫామ్ 17 సీలో నమోదైన ఓట్లను సరిచూసుకోవాలి
- ప్రతి రౌండ్‌లో అభ్యర్థులవారీగా వచ్చిన ఓట్ల వివరాలను కౌంటింగ్ ఏజెంట్లు భద్రపరచాలి
- కౌంటింగ్‌లో ఎదురయ్యే సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- సరైన అభ్యంతరాలుంటే రీ కౌంటింగ్, రెండవ రీ కౌంటింగ్ అడగవచ్చు
- అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా తక్కువ ఉంటే జాగ్రత్తగా వ్యవహరించాలి



### ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభమైన 30 నిమిషాల తరువాత ఈవీఎం ఓట్ల లెక్కింపు మొదలౌతుంది. రెండు ప్రక్రియలు సమాంతరంగా సాగుతాయి. ఈవీఎంల కంట్రోల్ యూనిట్లు, ఫామ్ 17 సీలను స్ట్రాంగ్ రూమ్ నుండి వరుస క్రమంలో తెచ్చి ఒక్కొక్క టేబుల్‌కు ఒక్కొక్క ఈవీఎంను ఇస్తారు. ఒక రౌండ్ కౌంటింగ్ మొత్తం పూర్తి అయి ఫలితాలను బోర్డుపై రాసిన తరువాత ఈవీఎంలు, ఫామ్ 17 సీ లను వెనుకకు పంపించిన తరువాత మాత్రమే తరువాత రౌండ్ లెక్కింపును చేపడతారు.

### కౌంటింగ్ ఏజెంట్ల బాధ్యత

ఈవీఎం కంట్రోల్ యూనిట్ పై ఉన్న పేపర్ సీల్ నంబరును, అది సక్రమంగా ఉన్నదీ, లేనిదీ కౌంటింగ్ ఏజెంట్ జాగ్రత్తగా పరిశీలించాలి. 'టోటల్' బటన్ నొక్కినప్పుడు మొత్తం పోలైన ఓట్ల సంఖ్య డిస్ ప్లేలో కనిపిస్తుంది. దీన్ని ఫామ్ 17 సీ లో నమోదు చేయబడిన ఓట్ల సంఖ్యతో పోల్చి చూసుకోవాలి. ఫలితాలను చూడటానికి 'రిజల్ట్' సెక్షన్ పై ఉన్న ఆకుపచ్చ కాగితపు సీల్ ను చించి బటన్ నొక్కితే వివిధ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల సంఖ్య డిస్ ప్లే అవుతాయి. అభ్యర్థులవారీగా వచ్చిన ఓట్లను ఫామ్ 17 సీ లోని పార్ట్-2 లో కౌంటింగ్ ఏజెంట్ నమోదు చేసుకోవాలి. కౌంటింగ్ అధికారి నమోదు చేసిన ఫారమ్ 17 సీని పరిశీలించి ఓట్ల నమోదు సరిగా ఉంటే కౌంటింగ్ ఏజెంట్లు సంతకం చేయాలి. ప్రతి రౌండ్ చివరిలో రిటర్నింగ్ అధికారి అన్ని కౌంటింగ్ టేబుళ్ల వద్ద అభ్యర్థులవారీగా వచ్చిన ఓట్లను నమోదు చేసి తన సంతకంతో ఉన్న కాపీని అభ్యర్థి/ఎన్నికల ఏజెంట్ కు అందజేస్తారు.

### కౌంటింగ్‌లో ఎదురయ్యే సమస్యలు

కంట్రోల్ యూనిట్ డిస్ ప్లే పనిచేయకపోతే (అభ్యర్థులవారీగా పోలైన ఓట్లను చూపకపోతే) అట్టి యూనిట్లను రిటర్నింగ్ అధికారి కస్టడీలో ఉంచి, చివరలో ఆ బూత్ కు సంబంధించిన వివి ప్యాట్లను లెక్కిస్తారు. పోలింగ్ జరిగిన రోజున చివరలో 'క్లోజ్' బటన్ నొక్కటం మరచిపోయి ఉంటే, 'టోటల్' బటన్ నొక్కి నమోదైన ఓట్ల వివరాలు తెలుసుకుని ఫారమ్-17 సీ తో సమానంగా ఉంటే ఫలితాలను రిజల్ట్ బటన్ ద్వారా తెలుసుకుంటారు. టోటల్ ఓట్లు మరియు ఫామ్ 17 సీ లో నమోదైన ఓట్ల సంఖ్య ఒకటిగా లేకపోతే ఆ కంట్రోల్ యూనిట్ ఫలితాలను లెక్కించకుండా రిటర్నింగ్ అధికారి కస్టడీలో ఉంచుతారు. మాక్ పోల్ ఓట్లు కంట్రోల్ యూనిట్ నుండి తొలగించకపోవటం/ మాక్ పోల్ వివి ప్యాట్లను తొలగించకపోటం జరిగినప్పుడు ముందుగా ఆ సమాచారం ఉంటే అభ్యర్థులకు తెలియజేసి అటువంటి కంట్రోల్ యూనిట్ లను స్ట్రాంగ్ రూమ్ లోనే ఉంచుతారు.

### ప్రతి రౌండ్ టెస్ట్ చెకింగ్

ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత అబ్జర్వర్ ఏదైన రెండు కంట్రోల్ యూనిట్లను ఎంపిక చేసి ఫలితాలను సరిచూస్తారు. అలా ఎంపిక చేసిన కంట్రోల్ యూనిట్లు చూపిన సమాచారం నమోదు చేయటంలో తప్పులు గుర్తిస్తే వాటిని ఫలితాల పత్రంపై సరిదిద్దుతారు. తప్పులు చేసిన కౌంటింగ్ సిబ్బందిని తొలగించి వేరొకర్ని నియమిస్తారు.

### ఫలితాల నమోదు

ఓట్ల లెక్కింపు ప్రతి రౌండ్ చివర ప్రతి టేబుల్ వద్ద ఉన్న కౌంటింగ్ సూపర్ వైజర్ ఫామ్17 సీ పార్ట్ 2లో అభ్యర్థులవారీగా వచ్చిన ఓట్లను నమోదు చేసి కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకుంటారు. దీని ఒక కాపీని రిటర్నింగ్ అధికారికి, రెండో కాపీని పోలింగ్ ఏజెంట్ కు ఇస్తారు. పై విధంగా ప్రతి కౌంటింగ్ టేబుల్ నుంచి వచ్చిన సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి తన టేబుల్ దగ్గర ఉన్న అభ్యర్థి/ఎన్నికల ఏజెంటు/కౌంటింగ్ ఏజెంట్లకు చూపించి నమోదు చేసుకునే అవకాశం ఇస్తారు. తన సంతకంతో ఆ కాగితాలను ఫారమ్ 20 లో ఫలితాలను నమోదు చేసే అధికారికి పంపుతారు. ప్రతి రౌండ్ కు ఫలితాల పట్టిక తయారు చేసి అబ్జర్వర్/రిటర్నింగ్ అధికారి ఇద్దరు సరిచూసి సంతకాలు చేస్తారు. దీని ప్రతిని అభ్యర్థి/ ఎన్నికల ఏజెంట్/కౌంటింగ్ ఏజెంట్లకు అందజేసి బోర్డుపై కూడా రాస్తారు. ఫలితాలు నమోదు చేయటంలో కానీ, కూడికల్లో కానీ తప్పులు చేస్తే రిటర్నింగ్ అధికారిపై తీవ్ర చర్యలు తీసుకోబడతాయి.

### వివి ప్యాట్ల లెక్కింపు

మొత్తం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత మాత్రమే వివి ప్యాట్ల లెక్కింపు చేపడతారు. మొదటగా.. కంట్రోల్ యూనిట్ల డిస్ ప్లేలో ఫలితాలు రాకపోవటం వలన పక్కన పెట్టిన పోలింగ్ బూత్ లకు చెందిన వివి ప్యాట్ల లెక్కింపును చేపడతారు. మాక్ పోల్ ఓట్లు/వివి ప్యాట్లను తొలగించకపోవటంవల్ల పక్కన ఉంచిన బూత్ లకు చెందిన వివి ప్యాట్లను రెండవ క్రమంలో లెక్కిస్తారు. కంట్రోల్ యూనిట్లలో నమోదైన ఓట్ల సంఖ్య, ఫారమ్ 17 సీలో నమోదైన ఓట్ల సంఖ్యలో తేడా ఉండటం వలన పక్కన పెట్టిన బూత్‌ల వివి ప్యాట్లను కూడా లెక్కిస్తారు. అయితే.. అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా ఈ జాబితాలోని బూత్ లో పోలైన ఓట్ల కంటే తక్కువగా ఉంటే మాత్రమే ఈ బూత్ ల వివి ప్యాట్లను లెక్కిస్తారు. నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం/సెగ్మెంట్‌లో లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన 5 పోలింగ్ బూత్‌ల వివి ప్యాట్ల లెక్కింపు చేపడతారు. అన్ని రౌండ్ల ఫలితాలు ప్రకటించిన తరువాత వివి ప్యాట్ల లెక్కింపు పై అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ రాతపూర్వకంగా దరఖాస్తు చేస్తే దానిపై రిటర్నింగ్ అధికారి రాతపూర్వకంగా కారణాలు తెలియజేస్తూ తన నిర్ణయం తెలియజేయాలి.

### రీకౌంటింగ్

ఓటింగ్ యంత్రాల విషయంలో రీ కౌంటింగ్ అడిగే అవకాశాలు తక్కువ అయినా.. రాతపూర్వకంగా కారణాలు చెబుతూ అభ్యర్థి/ఎన్నికల ఏజెంట్ రీ కౌంటింగ్ కోరవచ్చు. ఫారమ్ 20లో అభ్యర్థులవారీగా ఓట్ల వివరాలు నమోదైన తరువాత.. ఒకటి రెండు నిమిషాలు రిటర్నింగ్ అధికారి నిరీక్షించాలి. ఆ సమయంలో ఎవరైనా రీ కౌంటింగ్ అడిగితే నిర్దిష్ట సమయంలో రాతపూర్వకంగా తగు కారణాలతో దరఖాస్తు ఇవ్వటానికి రిటర్నింగ్ అధికారి సమయం ఇవ్వాలి. సహేతుకమైన కారణాలు చూపినప్పుడు మాత్రమే రీ కౌంటింగ్ జరపాలి. రిటర్నింగ్ అధికారి ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కారణాలను వివరిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొనాలి. రీ కౌంటింగ్ జరిపిన తరువాత ఫారమ్ 20లో తగు మేరకు మార్పులు చేసి ఫలితాలను ప్రకటించాలి. తుది ఫలితాల పట్టికపై రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన తరువాత రీ కౌంటింగ్ అడగరాదు. అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా అతి తక్కువగా ఉండి మొదటి రీ కౌంటింగ్ లో ఫలితాలలో మార్పులు ఉంటే రెండవ రీ కౌంటింగ్ కోరవచ్చు.

### కౌంటింగ్ వాయిదా

అనివార్య కారణాల వల్ల కౌంటింగ్ వాయిదా వేస్తే రిటర్నింగ్ అధికారి ఈవిఎంలు/వివి ప్యాట్లు/ఎన్నికల పత్రాలు అన్నింటికి సీల్ వేయించి భద్రపరచాలి.

### అబ్జర్వర్ల అధికారాలు

కౌంటింగ్ నిలిపివేయడానికి లేదా ఫలితాలను ఆపటానికి అబ్జర్వర్‌కు అధికారం ఉంటుంది. కౌంటింగ్‌ను తిరిగి ప్రారంభించటానికి ఎన్నికల సంఘం అనుమతి కావాలి. ప్రత్యేక పరిస్థితుల్లో కౌంటింగ్‌ను వాయిదా వేసే హక్కు ఎన్నికల సంఘానికి ఉంటుంది. అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా తిరస్కరించిన పోస్టల్ బ్యాలెట్‌ల కన్నా తక్కువగా ఉంటే, తిరస్కరించిన పోస్టల్ బ్యాలెట్‌ను రిటర్నింగ్ అధికారి/అబ్జర్వర్ తిరిగి పరిశీలించి తమ నిర్ణయాన్ని తెలియజేయాలి. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వస్తే లాటరీ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. ఫలితాలను ప్రకటించే ముందు రిటర్నింగ్ అధికారి.. అబ్జర్వర్ నుండి అనుమతి తీసుకోవాలి. మొత్తం కౌంటింగ్ ప్రొసీడింగ్స్ ను నమోదు చేసి రిటర్నింగ్ అధికారి.. అభ్యర్థుల సంతకం తీసుకోవాలి.

# కంబోడియా బాధితులను వెనక్కి రప్పించండి

- అక్కడ చిక్కుకున్న యువకులను రాష్ట్రానికి తీసుకురావాలి
- తగిన చర్యలు తీసుకోవాలంటూ సీఎస్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి(చైతన్యరథం): ఉపాధి అవకాశాల పేరుతో నకిలీ ఏజెన్సీల చేతుల్లో మోసపోయి కంబోడియా దేశంలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న తెలుగు యువకులను స్వరాష్ట్రానికి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సీఎస్‌కు చంద్రబాబు లేఖ రాశారు. ఏపీకి చెందిన వందలాది మంది యువకులు కంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి అవకాశాల పేరిట కొన్ని నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయన్నారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడింది. బాధిత యువతను రాష్ట్రానికి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. కాంబోడియా, లావోస్, ఇతర ప్రాంతాల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బాధిత యువత స్వప్రయత్నాలతోనే గమ్యస్థానాలకు చేరుకుంటోంది. కేంద్రప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు కోరారు.



చైతన్యరథం

# యుగానికి ఒక్కడు.. ఎన్టీఆర్

- పేదల దేవుడు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు
- జయంతి వేడుకల్లో నేతల నివాళి
- ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



అమరావతి(చైతన్యరథం): యుగానికి ఒక్కడిలా ఎన్ని తరాలు మారినా తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ధృవతార ఎన్టీఆర్ అని టీడీపీ నేతలు కొనియాడారు. పేదల పక్షపాతి ఎన్టీఆర్ నాలుగు దశాబ్దాల కిందట ప్రారంభించిన సంక్షేమ పథకాలనే నేడు యావత్‌దేశం అమలుచేస్తోందన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాలంకరణతో వేడుకలు ప్రారంభించి సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ.. తెలుగుకు వెలుగు తెచ్చింది ఎన్టీఆర్ అని కొనియాడారు. 1983లో తెలుగుదేశం ప్రభంజనంతో ఢిల్లీకి వణకుపుట్టించి ఢిల్లీలో తెలుగు ఖ్యాతి చాటారన్నారు. ఆడవారికి ఆస్తిలో సమానహక్కు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇచ్చింది ఎన్టీఆరేనన్నారు. ఆయన పెంచిన తెలుగుదేశం అనే చెట్టు నేడు మహావృక్షమైందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని.. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని ఉద్ఘాటించారు.

## ఎన్టీఆర్ ఆశయాలకు పునరంకితం కావాలి: దేవినేని

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ ప్రపంచంలోని తెలుగువాళ్లందరూ నేడు ఎన్టీఆర్‌ను గుర్తుకు తెచ్చుకుంటున్నారన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, నీతి, నిజాయితీ,నిర్భీతికి ఎన్టీఆర్ మారుపేరు అన్నారు.



సినీ రంగానికి రాజు, రారాజు ఆయనే. పౌరాణికం,సాంఘికం ఏదైనా పాత్రలో ఒదిగి పోవటం ఎన్టీఆర్ ప్రత్యేకత. 60 ఏళ్ల వయసులో చైతన్య రథంపై 35వేల కిలోమీటర్లు తిరిగిన ప్రపంచంలోనే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. కుమారుల వివాహాలకు సైతం వెళ్లకుండా పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలని ఎంతో శ్రమించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, మాండలిక వ్యవస్థ, పద్మావతీ మహిళా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటుతో పాటు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. నాడు ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ కార్య క్రమాలనే నేటికీ అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నా యన్నారు. ఆ మహానుభావుడి ఆశయాలకు మనమందరం పునరంకితం కావాలని దేవినేని పిలుపుఇచ్చారు.

## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన నేత: ఆనంద్ బాబు

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి 42ఏళ్లు అయిందన్నారు. ప్రజలకు సేవ చేయడానికే పార్టీ పెట్టిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన గొప్ప



నాయకుడు. ఎన్టీఆర్ నాడు ప్రారంభించిన పక్కా గృహాలు, పింఛన్లు, జనతా వస్త్రాలు లాంటి ఎన్నో పథకాలను తరువాత దేశం మొత్తం అనుకరించింది. కూటమి రాజకీయాలకు పునాది వేసి జాతీయ పార్టీల ఆధిపత్యాన్ని నిలువరించిన మహానాయకుడు ఎన్టీఆర్. ఆయన ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు పార్టీని నడిపిస్తున్నారు.
రాబోయే రోజుల్లో యువనేత లోకేష్ పార్టీని ముందుకు తీసుకువెళ తారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి మరలా అధికారం లోకి రాబో తోందని ఆనందబాబు అన్నారు.

## రాజకీయ సంస్కరణలకు ఆద్యుడు: కన్నా



మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో రాజకీయ సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు. నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయనకు ఆయనే సాటి. దివంగత ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన నేత: ఆలపాటి

మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ యుగపురుషుడు, కళారంగ కిరీటి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ప్రతిష్టను ఎన్టీఆర్ ప్రపం చం నలుదిక్కులా



చాటారన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం ఒక సంచలనం. భారతదేశ రాజకీయాలనే ఒక మలుపు తిప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి మాట్లాడాలంటే.. తెలుగుదేశం ముందు, తర్వాత అని రెండు కాలాలుగా విభజించి మాట్లాడుకునేలా ఎన్టీఆర్ చేశారు. రాజకీయల్లోకి నిజమైన యువ రక్తాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఇందిరాగాంధీనే ఎదిరించి ఫెడరల్ విధానంలో రాష్ట్ర హక్కులను కాపా డిన నాయకుడు ఎన్టీఆర్. గత ఏడాది ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపాం. 'రమే రామే మనో రమే' అనే పేరుతో ఎన్టీఆర్‌పై పుస్తకం తీసు కొస్తున్నాం. ఈ పుస్తకాన్ని రాబోయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా విడుదల చేస్తామని ఆలపాటి చెప్పారు.

## ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: పార్థసారది

మాజీ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ విపత్తుల్లో జోలి పట్టుకుని విరాళాలు సేకరించి తెలుగు జాతిని ఆదుకున్న నాయకుడు ఎన్టీఆర్



అన్నారు. దిగజారుతున్న నేటి రాజకీయాలను బాగు చేయాలంటే ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి. ఎన్టీఆర్ సంక్షేమ సిద్ధాంతం, చంద్రబాబునాయుడి అభివృద్ధి మంత్రం తెలుగు ప్రజలకు శ్రీరామ రక్ష. పరిపాల కుడు ప్రజల ఆస్తుల విలువను పెంచాలి. ఆస్తులను నాశనం చేయరాదని కన్నా అన్నారు.

## స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించారు: దువ్వారపు



శాసనమండలి సభ్యుడు దువ్వారపు రామారావు మాట్లాడు తూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమైన నాయ కత్వాన్ని ఎన్టీఆర్ అందించారు. రాబోయే రోజుల్లో యువనేత నారా లోకేష్ పార్టీని విజయవంతంగా నడిపిస్తారన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలి: జంగా

మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ స్థాపించిన అతి కొద్ది కాలంలో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ



ప్రాధాన్యత కల్పించిన నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి అభివృద్ధి బాటలో నడిపించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సమస్యలు సమసిపోవాలంటే ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలన్నారు.

## తెలుగుజాతి ఎప్పటికీ మరువదు: మర్రెడ్డి



తెలుగురైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారం కొన్ని కులాలకే పరిమితమైన పరిస్థితుల నుంచి అధికారాన్ని బడుగులకు అందించి అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని నిలపడం కోసం ఎన్టీఆర్ పార్టీ పెట్టారన్నారు. వెయ్యి జయంతులు వచ్చినా తెలుగుజాతి ఎన్టీఆర్‌ను మరిచిపోదన్నారు.

- (మిగతా వివరాలు 6లో)

# ఎన్టీయార్‌కు భారత రత్న ప్రకటించాలి



- సీఎస్‌ను తొలగించి సీబీఐతో విచారణ చేయించాలి
- కేంద్ర పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ జరపాలి
- టీడీపీ ఎంపీ కనకమేడల డిమాండ్

న్యూఢిల్లీ:ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కాక దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించిన తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.టి.రామారావుకు భారత రత్న పురస్కారం ప్రకటించాలని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఎన్టీయార్ 101వ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం పార్లమెంట్ అవరణలోని ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి కేట్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నట్లు ఆయన చెప్పారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన నేత ఎన్టీయార్ అని, ఈ రికార్డు ఇంత వరకు భారత దేశంలో ఎవ్వరికీ సాధ్యం కాలేదని అన్నారు.తెలుగు రాష్ట్ర రూపు రేఖలు మార్చడంలో ఎన్టీయార్ తన పరిపాలనలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు ఎంతో తోడ్పాద్దాయన్నారు. రాజకీయాలంటే కొందరికి మాత్రమే సొత్తు కాదని... బీసీ, ఎస్సీ, ఎస్టీలను కూడా అధికారాన్ని పంచిన వ్యక్తి ఎన్టీయార్ అని అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యంతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని,దీంతోపాటు అభివృద్ధి లోనూ రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోనూ ఎన్టీయార్ కీలక పాత్ర పోషించారని, పార్లమెంట్‌లో టీడీపీ ప్రతిపక్ష పార్టీగా కూడా సేవలు అందించిందని, నేష నల్ ఫ్రంట్‌ను ఏర్పాటుచేసి దేశ రాజకీయాలకు నడిపించిన వ్యక్తి ఎన్టీయార్ అని అన్నారు. దేశ రాజకీయాల్లో ఎంతో విశిష్ట సేవలందించిన ఎన్టీయార్‌కు భారత రత్న ఇవ్వాలని ప్రస్తుత రాష్ట్రపతిని, రాబోయే ప్రభుత్వాన్నికూడా డిమాండ్ చేశారు.

**సీఎస్‌ను తొలగించి సీబీఐతో విచారణ జరిపించాలి**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డి కొనసాగితే కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా సాగుతుందనే నమ్మకం తమకు లేదని, వెనువెంటనే ఆయన్ను తప్పించి, ఆయన చేసిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కనకమేడల డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం ఓడిపోతామని భావించిన వైసీపీ నేతలు తమకు ఓటు వేయని వారిపై దాడులకు దిగారని, హత్యాయత్నాలకు ప్రయత్నించారని అన్నారు. చివరకు విధులు సక్రమంగా నిర్వహించిన పోలీసులపై కూడా దాడులు చేశారని, మొత్తంగా రాష్ట్రంలో హింసాత్మక వాతావరణాన్ని సృష్టించి కౌంటింగ్ ప్రక్రియను హైజాక్ చేయాలనే కుట్ర జరుగుతోందని అన్నారు. వైసీపీ రౌడీ మూకలకు సీఎస్‌తోపాటు కొందరు కీలక అధికారులు మద్దతుగా ఉన్నారని, సీఎస్‌ను తొలగిస్తేనే కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరుగుతుందని అన్నారు. దీంతో పాటు కేంద్ర పరిశీకుల సమక్షంలో కౌంటింగ్ జరపాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలను మోహరించాలని, అలాగే మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియను చేపట్టాలని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు.

# బే ఏరియాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



అమెరికా: 'నేల ఈనిందా... ఆకాశం చిల్లు పడిందా..' అన్న ఎన్టీఆర్ నోటి నుంచి ఈ డైలాగ్ రాగానే మైదానమంతా పావుగంట సేపు దిక్కులు పిక్కటిల్లేలా కరతాల ధ్వనులు.. నినాదాలు. 'జనం... జనం..'– 'ప్రభంజనం.....' అన్న ఎన్టీఆర్ చైతన్య రథం మీద బయలుదేరగానే జనాలు గ్రామాలకు గ్రామాలు పొలం పనులు కూడా పక్కనపెట్టి రోడ్ల మీదకు చేరి ఉదయం నుంచి రాత్రి వరకు ఎదురు చూసిన రోజులు ఉన్నాయి.ఏంటి ఆ సమ్మోహనం ? ఓటు హక్కు లేని కుర్రాళ్ళ నుంచి పండు ముసలి వరకు పసి వాళ్లైపోయి అన్న స్పీచ్ వినగానే కేరింతలు కొట్టటం ఏంటి ? ఏంటి ఎన్టీఆర్ లోని గొప్పతనం? 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్‌పార్టీని ఎన్నికల్లో చూసుకుందాం రా..! అని తొడగొట్టి సవాల్ చేయడం వెనుక తెగింపు ఏమిటి? కాంగ్రెస్‌పార్టీని. బంగాళాఖాతంలో కలిపేయాలి.. భూస్థాపితం చెయ్యాలి.. కుక్క మూతి పిందెలు..అని ఏకి పారేస్తూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం అన్నను నేనున్నా అంటూ అలుపెరగక.. విరామమెరుగక రేయింబవళ్ళు చైతన్య రథంలో ఆంధ్రదేశం చుట్టేస్తున్న ఎన్టీఆర్ ప్రభంజనం ఢిల్లీ పీఠంలో గుబులు పుట్టించిందిరోడ్డు పక్కనే స్నానం.. బట్టలు ఉతుక్కోవడం.. ప్రజలతోనే సహపంక్తి భోజనాలు.. అలుపెరుగని పోరాటం.. చరిత్ర సృష్టించబడింది.. కేవలం తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకలించి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. ఆ మహానుభావుడి 101వ జయంతి వేడుకలను అమెరికాలోని బే ఏరియాలో ఈ రోజు తెలుగుదేశం సీనియర్ నాయకుడు 'జయరాం కోమటి' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు పలువురు హాజరై ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం బే ఏరియా నుంచి ఎంతోమంది ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళి వారివారి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేసి వచ్చారు. వారంతా తమ అనుభవాలను వచ్చినవారితో పంచుకున్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భక్త భల్లా, వెంకట్ కోగంటి, సుబ్బ యంత్ర, శ్రీనివాస్ వల్లూరిపల్లి, విజయ్ గుమ్మడి, సతీష్ అంబటి, హరి సన్నిధి, వెంకట్ అడుసుమల్లి, లియోన్‌రెడ్డి బోయపాటి, వెంకట్ మద్దిపాటి, సుధీర్ ఉన్నం, వెంకట్ జెట్టి, భరత్ ముప్పిరాళ్ళ, రవి కిరణ్ , నరహరి మార్నేని, హరి బాబు బొప్పూడి, వంశీ కృష్ణ నేలకుదిటి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




(5వ పేజీ తరువాయి)

# యుగానికి ఒక్కడు.. ఎన్టీఆర్

### రాజకీయాల్లో విప్లవం తెచ్చారు: మాణిక్యరావు



టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అధికా రాన్ని తీసుకొచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. రాజకీయాలు, విప్లవాలు వేరని పెద్దలు అంటారు. కానీ రాజకీయాల్లో విప్లవాన్ని తీసుకొచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.

### పేదల ఆకలి తీర్చిన నేత: ఆనందసూర్య



బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య మాట్లాడుతూ పేదవాడి కడుపు ఆకలి తీర్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు.

### ఎన్టీఆర్ అంటే ఒక బ్రాండ్: ఏఎస్ రామకృష్ణ

మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ఒక బ్రాండ్ అన్నారు. ఆయన





నిలు చుంటే ఒక హుందాతనం. నేడు రాష్ట్రంలో ఏ నలుగురు కలిసిన ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే చర్చే నడు స్తోంది. టీచర్లు ఎన్నికల విధుల్లో పాల్గొన వద్దని చెప్పిన జగన్‌రెడ్డిని ఆ టీచర్లే ఓడించబోతున్నారు. వారం రోజుల్లో రాష్ట్రానికి పట్టిన జగన్‌రెడ్డి అనే దరిద్రం వదల బోతోందని ధీమా వ్యక్తం చేశారు.

### మరణం లేని జననం: మన్నవ

గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ ఎన్టీఆర్‌ది మరణం లేని జననం అన్నారు. చాలామంది జీవిస్తూ..



మరణిస్తూ ఉంటారు.. కానీ, ఎన్టీఆర్ మరణించినా జీవించి ఉన్నారు. ఎన్టీఆర్ ఒక తరాన్ని ప్రభావితం చేశారు.. శాసించారు.. మార్గదర్శకంగా ఉన్నారు. గలగలా పారే గోదారిని అడిగినా, బిరబిరా పారే కృష్ణమ్మను ప్రశ్నించినా, ఉత్తుంగ తరంగ తుంగభద్రను కదిలించినా ఆ పవిత్ర నదుల హృదయ స్పందన ఒక్కటే... ఎన్టీఆర్, ఎన్టీఆర్. తూరుపు కనుమల్లో మండే సూర్యుడిలా ప్రభవించారు. జనం గుండె గొంతుకల్లో విప్లవ గీతమై ప్రతి ధ్వనించాడు. బూర్జువా భావజాల వ్యవస్థలపైన, భూస్వామ్య ఫ్యూడల్ ప్రభువుల పైన ఖడ్గం ఝళిపించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదం నేటికీ తెలుగు ప్రజల హృదయాల్లో జాతీయ గీతంలా మారుమోగుతోంది. తెలుగుజాతి చరిత్ర తిరగరాసిన ఆయన చరిత్ర భావి తరాలకు భగవద్గీత కావాలి. నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు కాదు.. యుగానికి ఒక్కడు.. యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధకుడు ఎన్టీఆర్

*- రాబోయే కూటమి ప్రభుత్వంలో ఆయన ఆశయాలకు పెద్దపీట*

*- టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ నివాళి*

మంగళగిరి: అంబేద్కర్ ఆశయసాధనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, అన్నం కోసం ఆత్మగౌరవాన్ని చంపుకోవద్దన్న అంబేద్కర్ మాటను సిద్ధాంతంగా మలచుకుని ఆకలికి, ఆత్మగౌరవానికి ఎంతో దగ్గర సంబంధం ఉందని గుర్తించిన తొలి నాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ కొని యాదారు. ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నివాళులర్పించిన అఖిల్.. దళితులను సొంతకాళ్లపై నిలబెట్టేందుకు ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతీ దళితుడు గుర్తించుకోవాలన్నారు. దళితులు, పేదవారు ఆకలి కోసం ఆత్మగౌరవం పోగొట్టుకోకూడదని గ్రహించి 1982 లోనే కిలో బియ్యం రూ.2 లకు ఇచ్చి వారి ఆకలి తీర్చాడు ఎన్టీఆర్. బడికి వెళ్లే ఏ దళిత బిడ్డా ఆకలితో ఉండకూడదని ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. అదే నేడు ఆహారభద్రత అంటూ ప్రపంచ దేశాలు మాట్లాడుతున్నాయి. దేశంలోనే తొలిసారిగా దళితులకు పక్కా ఇళ్లు కట్టించి, చేనేత సంఘాలతో బట్టలు నేయించి ఆప్కో ద్వారా దళితులకు బట్టలు అందించిన నాయకుడు ఎన్టీఆర్. 220 గురుకుల పాఠశాలలను స్థాపించి దళితులకు గురుకుల విద్యను అందించిన పెన్నిధి ఎన్టీఆర్.



నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా 1991లో బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతదేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న అం దించడంలో కీలకపాత్ర పోషించారు. దేశ ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్ఠించి ఆయన జన్మదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిన దళిత పక్షపాతి. దళితులపైన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌గా, మహేంద్రనాథ్‌ని ఆర్థికశాఖ మంత్రిగా, కాకి మాధవరావుని ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియ మించి దళితులకు సమున్నత స్థానం కల్పించిన పార్టీ టీడీపీ. ఎన్టీఆర్ సంక్షేమ సిద్ధాంతానికి చంద్రబాబు నాయుడు అభివృద్ధి మంత్రాన్ని జోడించి ఆ ఫలాలను దళితులకు అందించారు. దళితుల అభ్యున్నతి కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ చేసిన 42 సిఫార్సులను చంద్రబాబు నాయుడు యథాతథంగా ఆమోదించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధానికి, కేసుల సత్వర పరిష్కారానికి 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేశారు. విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం ద్వారా గతంలో ఇస్తున్న రూ.10లక్షల ఆర్థిక సాయాన్ని రూ.15లక్షలకు పెంచి వందలాది మంది దళిత విద్యార్థులకు విదేశీ విద్య అందించారు. ఎన్‌టిఆర్ విద్యోన్నతి పథకం ద్వారా సివిల్ సర్వీసెస్ పరీక్షల శిక్షణ కోసం దళిత విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు.

చంద్రన్న ప్రభుత్వం 21,763బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసింది. అంతేకాకుండా ఎస్సీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుచేసింది. ఒకప్పు డు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉందా అన్న పరిస్థితి నుంచి ఐదేళ్లల్లో 3లక్షల మంది దళిత యువతీ-యువకుల ఉపాధికి వేలకోట్ల రూపా యలు వెచ్చించింది. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా దళితులకు లక్షల రూపాయల విలువచేసే 140 ఇన్నోవా కార్లు, 250 షిఫ్ట్ డిజైర్ కార్లు, 500ట్రాక్టర్లు,5వేల ట్రాలీ వాహనాలు అందించింది. పరిశ్రమల స్థాపనకు భారీ రాయితీలతో పాటు కాంట్రాక్టు పనులలో రూ. 5 కోట్ల వరకు రాయితీలు ఇచ్చారు. భూమి కొనుగోలు పథకం ద్వారా దళితులకు చంద్రబాబు ప్రభుత్వం 5వేల ఎకరాలు కొనిచ్చింది. గురుకులాలు, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ద్వారా మేలైన విద్యను అదిం చింది. ఇలా చెప్పుకుంటూ పోతే దళితుల సాధికారతకు చంద్రన్న అమలు చేసిన పథకాలు స్వతంత్ర్య భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదు. రాబోయే కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ ఆశయాల కు అనుగుణంగా పరిపాలన ఉంటుందని అఖిల్ అన్నారు.

## గులకరాయి కేసు నిందితుడికి బెయిల్

విజయవాడ: సీఎం జగన్‌పై గులకరాయి విసిరిన కేసులో నిందితుడు సతీష్‌కు విజయవాడ కోర్టు మంగళవారం బెయిల్ మంజూరయింది. సతీష్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరయింది. శనివారం, ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంతకం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గత ఏప్రిల్ 13న విజయవాడలో సీఎం జగన్‌పై రాయి విసిరిన కేసులో అరెస్టయిన సతీష్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

### చంపే ఉద్దేశంతో దాడి చేసినా

# హత్యాయత్నం సెక్షన్ పెట్టరా?

*మంగళగిరి రూరల్ ఎస్ఐ తీరుపై డీజీపీకి వర్ల రామయ్య లేఖ*

- **బాధితుడు మాణిక్యారావు దళితుడైనందునే వివక్ష**
- **టీడీపీ ఏజెంట్‌గా ఉన్నాడని మాణిక్యారావుపై మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి దాడి**
- **ఎఫ్ఐఆర్‌లో 307 సెక్షన్ చేర్పించాలి**
- **ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి**

అమరావతి: ఈ నెల 13న జరిగిన పోలింగ్ లో మాచర్ల నియోజకవర్గంలోని కండ్లకుంట పోలింగ్‌బూత్‌లో టీడీపీ ఏజెంట్‌గా కూర్చున్న దళితుడు మాణిక్యారావుపై వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు, అను చరులు దాడి చేసి చంపేందుకు ప్రయత్నించినా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో హత్యాయత్నం కిందకు వచ్చే 307సెక్షన్ పెట్టకపోవటాన్ని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తప్పు బట్టారు. ఎఫ్ఐఆర్‌లో 307 సెక్షన్ చేర్చేలా మంగళగిరి రూరల్ పోలీసులను ఆదేశించాలని కోరుతూ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు మంగళవారం వర్ల రామయ్య లేఖ రాశారు. దళితుడైన నోముల మాణిక్యారావుపై, ఆయన కుటుంబంపై జరిగిన హీనాతి హీనమైన దాడి గురించి గతంలోనే ఫిర్యాదు చేసామని తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మాణిక్యారావు ఫిర్యాదు చేసినా, అక్కడి సబ్‌ఇన్స్‌పెక్టర్ తొలుత జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించారు. దీనిపై టీడీపీ నేతలు డీజీపీని ఆశ్రయించటంతో ఆయన ఆదేశాల మేరకు చేసేది లేక చివరికి జీరో ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో హత్యా యత్నానికి సంబంధించి అన్ని ఆధారాలు ఉన్న ప్పటికీ ఎఫ్ఐఆర్‌లో మాత్రం ఐపీసీ -307 సెక్షన్‌ను చేర్చలేదు. నోముల మాణిక్యారావు టీడీపీ తరపున ఎన్నికల ఏజెంటుగా కూర్చున్నం దుకే అతడిని హత్య చేసే ఉద్దేశంతో వైసీపీ ఎమ్మెల్యే, అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై పోలీసులు తొలుత ఎఫ్.ఐ.ఆర్ నమో దుకు నిరాకరించడం, తరువాత నమోదు చేసినా ఎఫ్ఐఆర్‌లో సెక్షన్ 307ను చేర్చక పోవడం..



ఎస్ఐకు వైసీపీ వారితో ఉన్న సంబంధాలను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మంగళగిరి రూరల్ పోలీసులు ఎఫ్ఐఆర్ లో ఐపీసీ -307 సెక్షన్ చేర్చేలా ఆదేశాలు జారీ చేయాలి. దళితుడైన మాణిక్యాలరావుపై వివక్షపూరితంగా వ్యవహరి స్తున్న ఎస్ఐపై తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీని వర్ల రామయ్య కోరారు.

# సజ్జలవి పిచ్చి ప్రేలాపనలు

- **వైసీపీ దుకాణం బంద్**
- **జగన్ పాలనలో వ్యవస్థల విధ్వంసానికి మాచర్లే ఉదాహరణ**
- **అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి అధికారంలోకి రాబోతోంది**
- **వైసీపీ నేతలు ఏ కలుగులో దాక్కున్నా వదలం**
- **చేసిన అరాచకాలన్నింటికీ మూల్యం చెల్లించక తప్పదు**
- **ధ్వజమెత్తిన మాజీమంత్రి దేవినేని**



అమరావతి(చైతన్యరథం):ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జూన్ 5న పెట్టాల్సిన ప్రెస్ మీట్ ఇవాళే పెట్టి బోరున విలపిస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. మంగళవారం నాడు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎస్ భూదందాను సాక్షాధారాలతో సహా బయటపెడితే మేం తప్పుడు ఆరోపణలు చేస్తున్నామని సజ్జల అనడం సిగ్గుచేటన్నారు.వైసీపీ నేతల్లా అబద్ధాలు చెప్పాల్సిన అవసరం మాకు లేదు, మేము ఉన్న వాస్తవాలే ప్రజల్లో ప్రజలకు చెప్తున్నాం. 15 రోజు లుగా మాచర్లలో ఏం జరుగుతుందని సజ్జల అంటున్నాడు.ఐదేళ్లుగా మాచర్లలో ఏంజరిగింది? రెండు లక్షలు కూడా లేని వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రెండు వేల కోట్లు ఎలా సంపాదించాడని దేవినేని ప్రశ్నించారు.

మాచర్లలో స్థానిక ఎన్నికల్లో టీడీపీ కార్య కర్తల్ని నామినేషన్ కూడా వేయకుండా దాడులు చేసింది ఎవరు? మాపార్టీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమా, లాయర్ కిశోర్‌పై మాచర్లలో పట్ట పగలే వైసీపీ గుండాలు దాడి చేశారు. ఈవీ ఎం ఎందుకు ధ్వంసం చేసావని పిన్నెల్లిని అడగకుం డా ఆ వీడియో ఎలా బయటికి వచ్చిందని ఈసీని సజ్జల ప్రశ్నించడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు దౌర్జన్యాలు చేసినచోట.. పోలింగ్ రోజునే మేము రీపోలింగ్ కోసం అడిగాం,కానీ మేము రీపోలింగ్ అడగలేదని సజ్జల మాట్లాడడం దివాళాకోరుత నం. అసత్య ప్రచారాలతో సోషల్ మీడియాని భ్రష్టు పట్టించింది సజ్జలకొడుకు భార్గవ్‌రెడ్డి కాదా? సీఎస్‌గా జవహర్‌రెడ్డి ఉంటే కౌంటింగ్ సజావుగా జరగదు, వెంటనే ఆయన్ని విధుల నుంచి తప్పించాలి.మరో నాలుగు రోజుల్లో జగన్ ప్రమాణస్వీకారం అంటూ సజ్జల పగటికలలు కంటున్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి అధికారం లోకి రాబోతోందని దేవినేని ధీమావ్యక్తం చేశారు.

**ఎక్కడున్నా వదిలిపెట్టం**

అధికారులను, ఈసీని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు. వాళ్ల బెదిరింపులకు భయపడే పరిస్థితి లేదు. పిన్నెల్లి సౌమ్యుడు, మంచివాడు అంటూ సజ్జల మాట్లాడటం సిగ్గుచేటు. పిన్నెల్లి మంచి వాడు అయితే గుండ్లపాడులో మా కార్యకర్త తోట చంద్రయ్య పీక కోసింది ఎవరు?స్థానిక ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు నామినేషన్ వేయకుండా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడింది ఎవరు? మాచర్లలో గ్రానైట్ లారీకి ఒక్కో లారీకి రూ.7000 వసూలు చేస్తున్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలు ఎలా భ్రష్టు పట్టాయనే దానికి మాచర్ల ఉదాహరణ. వైసీపీ నేతల అరాచకాలన్నిటికీ సజ్జల సమాధానం చెప్పాలి. ఇప్పటికే వైసీపీ నేతలు విదేశాలకు పారిపోతు న్నారు. పెద్దిరెడ్డి యంత్రాలు సైతం విదేశాలకు తరలించేశాడు. ఫలితాలు వచ్చాక వైసీపీ నేతలు ఏ కలుగులో దాక్కున్న బయటికి లాక్కొస్తాం. మీరు చేసిన అరాచకాలన్నిటికీ సమాధానం చెప్పా లి. వైసీపీ దుకాణం బంద్ అయింది. వైసీపీ ఐదేళ్ల అరాచకాలు, దౌర్జన్యాలను ఇన్నాళ్లు భరించిన ప్రజలు ఇక తట్టుకోలేమంటూ మండుటెండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చి కూట మికి ఓటువేసి వైసీపీని చావు దెబ్బ కొట్టారు. చదు వుకున్న యువత 80శాతం మంది కూటమికి ఓటేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలు కూటమికి మద్దతు పలికారు.వైసీపీ నేతలు ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి. వైసీపీ అరాచకాలు దేశం మొత్తం చూసింది. రంగ నాయకమ్మ మీద సోషల్ మీడియాపై పెట్టిన కేసు నుంచి ప్రతికార్యకర్త, నాయకునిపై పెట్టిన అక్రమ కేసులన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ నేతల్ని దేవినేని హెచ్చరించారు.

# 6 వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దు: హైకోర్టు

అమరావతి: మాచర్ల నియోజకవర్గ అధికార వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మరో మూడు కేసుల్లోనూ జూన్ 6వ తేదీ వరకు ఊరట లభించింది. ఈ నెల 13న పోలింగ్ రోజున రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ను ధ్వంసం చేసిన కేసులో ఇప్పటికే ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. అయితే ఆ తర్వాత రోజు జరిగిన దాడులు, బాధితులను బెదిరించారనే ఆరోపణ లపై పోలీసులు రెండు కేసులు పెట్టారు. అలాగే ఓ సీఐపై జరిగిన దాడి కేసులోనూ ఆయన పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. దీంతో ఈ మూడు కేసుల్లోనూ తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన ఏపీ హైకోర్టును ఆశ్ర యించారు. ఈ కేసుల్లో సోమవారం ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో తీర్పును రిజర్వ్‌లో ఉంచిన న్యాయ స్థానం.. మంగళవారం తీర్పు వెలువరించింది.

జూన్ 6వ తేదీ వరకు పిన్నెల్లిని అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. కౌంటింగ్ ముగిసే వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో ముందస్తు బెయిల్ ఇస్తూ విధించిన షరతులే ఈ కేసులకూ వర్తిస్తాయని తెలిపింది. కేసుల తదుపరి విచారణను జూన్ 6వ తేదీకి వాయిదా వేసింది.

### ఎన్టీఆర్ లిటరేచర్ సావనీర్ అండ్ వెబ్‌సైట్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఎన్టీఆర్ జయంతోత్సవాలు




హైదరాబాద్ (చైతన్యరథం): ఫిల్మ్ నగర్‌లో ఎన్టీఆర్ లిటరేచర్ సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్‌కు వ్యక్తిగత సేవలు అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమయాజులు, డాక్టర్ బి. ఎస్ ప్రసాద్, డాక్టర్ డి.ఎస్.కుమార్, డాక్టర్ నారాయణ ప్రసాద్, వ్యక్తిగత సహాయకులు, ఎన్టీఆర్ జీవితంపై పరిశోధనలు చేసిన జర్నలిస్టులను ఈ సందర్భంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా నందమూరి రామకృష్ణ, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, టీడీ జనార్ధన్, రఘురామ కృష్ణరాజు, నాయకులు హాజరయ్యారు.



ఎన్టీఆర్ డ్రైవర్ అంజయ్యను సత్కరిస్తున్న నందమూరి రామకృష్ణ, టీడీ జనార్ధన్



ఎన్టీఆర్ పీఏ శివరామ్‌కు సత్కారం



ఎన్టీఆర్ వంట మనిషి వీరయ్యకు సత్కారం



ఎన్టీఆర్ వ్యక్తిగత వైద్యుడు ప్రసాద్‌కు సత్కారం



ఎన్టీఆర్ వ్యక్తిగత వైద్యుడు డీఎస్ కుమార్‌కు సత్కారం



ఎన్టీఆర్ సహాయకుడు చంద్రశేఖర్ దంపతులను సత్కరిస్తున్న చిత్రం

## మెల్‌బోర్న్‌లో ఎన్టీఆర్‌కు నివాళి

ఆంధ్రుల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో నివాళులర్పిస్తున్న ఎన్ఆర్‌ఐలు. లగడపాటి సుబ్బారావు, శ్రీకాంత్, గోపి, రామ్, హరీష్, వంశీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## జవహర్‌రెడ్డిది.. అత్యంత భారీ భూ దోపిడీ

- ఆధారాలతోనే ఆరోపణలు
- నా ఆరోపణలు తప్పయితే ఎందుకు ఉపేక్షిస్తున్నారు
- సీఎస్‌కు మూర్తియాదవ్ సవాల్




విశాఖపట్నం:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ పరి సరాల్లో జరిగిన భూ కుంభకోణం రాష్ట్ర చరిత్ర లోనే అత్యంత భారీ కుంభకోణమని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. అసైన్డ్ భూముల వ్యవహారంలో వేల కోట్ల రూపాయల భూ కుంభ కోణం జరిగిందన్నారు. విశాఖలో మంగళవారం మూర్తియాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యవ హారంలో సీఎస్ జవహర్‌రెడ్డిపై ఆరోపణలు చేసి 72 గంటలు గడిచినా ఆయన ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ముందుగా బడుగువర్గాలకు చెందిన రైతులను ప్రలోభపెట్టి, బెదిరించి మొత్తం ఎసైన్డ్ భూములను రాయించుకుని, ఆ తరువాత అసైన్డ్ భూములపై హక్కులు కల్పిస్తున్నామంటూ జీవో తీసు కొచ్చి, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఫ్రీహెల్డ్ పట్టాలు రైతుల దగ్గరే ఉన్నాయా.. వైకాపా నేతల దగ్గర ఉన్నాయా అని సీఎస్ జవహర్‌రెడ్డిని ప్రశ్నిస్తే సమాధానం లేదు. నేను చేసిన ఆరోపణలు అవాస్తమని, నాకు లీగల్ నోటీసులు ఇస్తా నని సీఎస్ చేసిన ప్రకటనను స్వాగతించా. నేను తప్పుడు ఆరోపణలు చేస్తే ఎందుకు ఉపేక్షిస్తున్నారు? సుభాష్, రాజ్‌కుమార్ పేరుతో భూముల రిజిస్ట్రేషన్లు చేశారు. వీరిద్దరూ ఎవరు. ఎవరి బినామీలో తేలాలి. విలువైన భూములు ఎలా చేతులు మారాయో సమీక్ష జర పాలి. రిజిస్ట్రేషన్లు చేయాలంటూ డీఆర్‌వోలను స్వయంగా జవహర్‌రెడ్డే భయపెట్టి పని చేయిం చుకున్నారు. సీఎస్ కుమారుడి నేతృత్వంలో జరిగిన భూ కుంభకోణాలపై విచారణ జరిపిం చాలి. ఇప్పటికైనా నేను చేసిన ఆరోపణలు తప్పు అని నిరూపించాలి. అలా జరిగితే నేనే స్వయం గా నగర పోలీసు కమిషనర్ దగ్గరకు వెళ్లి లొంగి పోతా. అన్ని ఆధారాలతోనే నేను మాట్లాడుతున్నా.నా ఆరోపణ లపై సమాధానం చెప్పలేక బెదిరింపులకు పాల్ప డుతున్నారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జి, సీబీఐతో విచారణ జరిపించాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. రానున్న కూటమి ప్రభుత్వం లో దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కేసీఆర్‌కు చిక్కులు తప్పవా?



- పెద్దాయన చెతితేనే చేశాం
- వరుసబెట్టి అధికారుల వాంగ్మూలాలు
- కవితను తప్పించేందుకే...బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేయాలనుకున్నారు
- ట్యాపింగ్ సమాచారంతో సకల దందాలు

హైదరాబాద్: తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరికొద్ది రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయా? ఒకరి తరువాత ఒకరుగా మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన వాంగ్మూలాలతో ఇన్నాళ్లూ కొంచెం స్తబ్దుగా కనిపించిన ఈ కేసులో ఒక్కసారిగా భారీ కదలిక వచ్చినట్లయింది. ఈ వాంగ్మూలాల ఆధారంగా గత ప్రభుత్వ పెద్దలకు నోటీసులు పోలీసులు ఇవ్వబోతున్నారా అనే చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అప్పటి సీఎం కేసీఆర్ కనుసన్నలోనే జరిగిందని, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీజేపీ నాయకుడు బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసి ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను తప్పించేలా కేంద్రంతో బేరసారాలాడేందుకు ఆయన పథకం రూపొందించారని మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు చెప్పడం రాజకీయాలను కుదిపేస్తోంది. తమ సొంత నిర్ణయాలు ఏమీ లేవని, అంతా పెద్దాయన ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ తంతు కొనసాగినట్లుగా రాధాకిషన్‌రావు వెల్లడించారు. దీంతో ఈ కేసు విచారణ చేపడుతోన్న పోలీసులు ఇప్పుడు ఏం చేయనున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో మాజీ ఎస్ఐబీ అధికారులను అరెస్ట్ చేయగా, విచారణలో వారు గత ప్రభుత్వంలో కీలక నేతల పేర్లు బయటపెట్టారు. ఈ క్రమంలోనే రాధాకిషన్ రావ్ కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో గత ప్రభుత్వ పెద్దలకు నోటీసులు ఇస్తారా అనే చర్చ జరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో కల్వకుంట్ల ఫ్యామిలీకి చంచల్ గూడ జైల్లో చిప్పకూడు తినిపిస్తానని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి .. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరిని వదలొద్దని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈ కేసుకు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటకు రావడంతో త్వరలోనే ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోందని అంటున్నారు రాజకీయ పండితులు.

### అంతా ఒక సామాజికవర్గమే..

ఎందుకు ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది? అందుకు అనుసరించిన వ్యూహమేంటి.. ఎలా అమలు చేశారు వంటి వివరాలను ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు నేరాంగీకార వాంగ్మూలంలో వెల్లడించారు. ఢిల్లీ మద్యం కేసు నుంచి తన కూతురు కవితను తప్పించేందుకు నాటి తెలంగాణ సీఎం కేసీఆర్... బీజేపీ నేత బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసేందుకు కేసీఆర్ వేసిన ప్లాన్... పోలీసుల వైఫల్యంతో విఫలమయిందని చెప్పారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలతో బీజేపీ సంప్రదింపులు జరిపిందని చాలామంది అనుకుంటారని... కానీ వాస్తవానికి పైలట్ రోహిత్ రెడ్డితో మాత్రమే బీజేపీ సంప్రదింపులు జరిపిందని తెలిపారు. ఈ విషయం కేసీఆర్‌కు తెలియడంతో వేర్వేరు సామాజికవర్గాలకు చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేలను ఇందులో భాగం చేయాలని ఆదేశించినట్లు రాధాకిషన్‌రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. దుబ్బాక, హుజూరాబాద్‌లలో గెలిచి ఊపుమీదున్న బీజేపీని మునుగోడులో ఓడించాలని కేసీఆర్ అనుకున్నారని... అదే సమయంలో పైలట్ రోహిత్ రెడ్డి బీజేపీతో టచ్‌లోకి వెళ్లడంతో కేసీఆర్... బీజేపీ నేతల ఫోన్లను ట్యాప్ చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బీజేపీ నేతలకు ఉచ్చు బిగించాలని కేసీఆర్ చూశారన్నారు. ఈ కేసులో బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసి కవితను లిక్కర్ స్కాం నుంచి తప్పించేందుకు కేంద్రంతో బేరసారాలు ఆడాలనేది కేసీఆర్ ప్లాన్‌గా తెలిపారు. సంతోష్‌ను అరెస్ట్ చేయడానికి కేరళకు అధికారులను చార్టర్డ్ విమానంలో పంపించారని తెలిపారు. అయినా కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ కాలేదన్నారు. అంతలోనే న్యాయస్థానం ఈ కేసును సిట్ నుంచి బదిలీ చేసి సీబీఐకి అప్పగించిందన్నారు. తాను అనుకున్న విధంగా జరగకపోవడంతో కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తన వాంగ్మూలంలో రాధాకిషన్ రావు వివరించారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్ రావును గత ప్రభుత్వ పెద్దలు కావాలనే ఇంటెలిజెన్స్ చీఫ్‌గా (ఓఎస్‌డీ) నియమించినట్టు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రభాకర్ రావు ఇంటెలిజెన్స్‌కు వచ్చిన తర్వాతే తనతో సహా ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులను ఇంటెలిజెన్స్, ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌కు తీసుకువచ్చారని తెలిపారు. తనదీ అదే సామాజిక వర్గం కావడంతో గత ప్రభుత్వం తనకు మూడేళ్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ (ఓఎస్‌డీ)గా అవకాశం ఇచ్చిందని వివరించారు. ముఖ్యంగా భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావు, వేణుగోపాల్ రావు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసుకొని లీడ్ చేసినట్లు చెప్పారు. టాస్క్‌ఫోర్స్‌పరంగా మొత్తం వ్యవహారం తానే దగ్గరుండి నడిపించానని రాధాకిషన్ రావు తెలిపారు. ప్రతిపక్షాలకు చెందిన డబ్బు పట్టుకోవడం, భారాస అవసరాల కోసం అందుతున్న డబ్బు సజావుగా రవాణా అయ్యేలా చూడటంలో ప్రణీత్‌రావుతో కలిసి పనిచేయాలని ప్రభాకర్‌రావు నన్ను ఆదేశించారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు టీ రాజయ్య, పట్నం మహేందర్‌రెడ్డి, అప్పట్లో బీఎస్‌పీ నేతగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నేతలు ఈటల రాజేందర్, బండి సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డి కుమారుడు రఘువీర్ తదితరుల ఫోన్లను ట్యాప్ చేశాం. 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదలైన ఈ పని.. 2019 లోక్‌సభ ఎన్నికలు, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలు, 2023 ఎన్నికల్లోనూ కొనసాగింది. 2020లో పదవీ విరమణ చేసిన తర్వాత కేసీఆర్ ఆశీస్సులతో ప్రభాకర్‌రావు మళ్లీ ఎస్ఐబీ అధినేతగా నియమితులయ్యారు. కొంతకాలం నిఘా విభాగాధిపతిగానూ పనిచేశారని రాధాకిషన్‌రావు తెలిపారు.

### ఎవరినీ వదల్లేదు


ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడించారు. భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్ పార్టీలకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు కూడా ట్యాప్ చేశాం. ఎస్ఓటీ, టాస్క్ ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేశాం. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు సైతం ట్యాప్ చేశామని భుజంగరావు చెప్పినట్లు సమాచారం. భారాస నేతల సూచనలతో పలు సెటిల్మెంట్లు చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించాం. భారాస నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లాం. రియల్టర్లు ఎలక్టోరల్ బాండ్లు కొనేలా చేశాం. మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించాం. పేపర్ లీకేజీపై కేటీఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశామని అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

### కీలకంగా అదనపు ఎస్పీ తిరుపతన్న

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్న కీలకంగా వ్యవహరించారు. ఎస్ఐబీ ఐజీ ప్రభాకర్‌రావు, అదనపు ఎస్పీ భుజంగరావు ఆదేశాలతోనే తాను దాడులకు పాల్పడినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తిరుపతన్న పేర్కొన్నట్లు సమాచారం. తెలంగాణలో జరిగిన మూడు ఉపఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లోనూ తిరుపతన్న బృందం కీలకంగా పనిచేసింది. భారాస పార్టీ ప్రత్యర్థుల డబ్బులు ఎక్కడ రవాణా అవుతుంటే అక్కడికి వెళ్లి పట్టుకున్నాం. కాంగ్రెస్, భాజపా పార్టీలకు డబ్బు చేరకుండా అడ్డుకట్ట వేశాం. దీని కోసం ఇద్దరు ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నాం. పీఓఎల్-2023 పేరుతో ప్రత్యేక ఎన్నికల వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకున్నాం. ప్రణీత్ కుమార్ ఇచ్చిన సమాచారంతోనే 15 ఆపరేషన్లు, మెరుపు దాడులు చేసి కాంగ్రెస్, భాజపా సానుభూతిపరుల డబ్బులను సీజ్ చేశాం. ప్రస్తుత మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి మిత్రుడు గాలి అనిల్ కుమార్లకు చెందిన డబ్బులను స్వాధీనం చేసుకున్నాం. కామారెడ్డి ఉపఎన్నిక కోసం ప్రత్యేక బృందాన్ని నియమించుకున్నాం. రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డితో పాటు భాజపా నేత వెంకటరమణారెడ్డిపై నిఘా పెట్టాం. మొత్తం 300 మంది సెల్ఫోన్లను ట్యాప్ చేశాం. తద్వారా సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించామని తిరుపతన్న తెలిపాడు.

రాజకీయ ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయించారని ఇప్పటి వరకూ అనుకుంటున్న వారు తాజాగా వెల్లడైన వాస్తవాలతో కంగు తిన్నారనే చెప్పాలి. ఈ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించిన రాధాకిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం చూస్తే.. సొంత పార్టీ నేతల్ని సైతం కేసీఆర్ వదల్లేదని వెల్లడయింది. నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలతో విభేదాలున్న నేతల్నీ వదల్లేదు. బీఆర్ఎస్‌ను వ్యతిరేకించిన ప్రతి ఒక్కరి ఫోన్లను ట్యాప్ చేశారు. వ్యక్తిగత రహస్యాలు తెలుసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇతరుల వ్యక్తిగత విషయాలు తెలుసుకోవడం అనేది అత్యంత తీవ్రమైన విషయం. సాక్ష్యాలు దొరకకుండా చేసేస్తామని.. లేకపోతే దొరికే అవకాశం లేదని ఇలా చేయడం పూర్తిగా అధికార దుర్వినియోగం చేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమే. కేసీఆర్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఇదే జరిగిందని రాధాకిషన్ రావు వాంగ్మూలం ద్వారా ప్రజల ముందుకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ ఎన్ని రాజకీయ లక్ష్యాలు సాధించారో కళ్ల ముందే ఉంది.. ఆ లక్ష్యాలు ఆయనను రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లకపోగా ఇప్పుడు పాతాళంలోకి నెట్టేశాయి. ఇప్పుడు ఆయనను నమ్మడానికి సొంత వారు కూడా సిద్ధపడరేమో?

# కేసీఆర్‌కు ముందే తెలుసు!




- ఢిల్లీ మద్యం కేసులో అనూహ్య మలుపు
- హైకోర్టులో బాంబు పేల్చిన ఈడీ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ మద్యం కేసు అనూహ్య మలుపు తీసుకునేలా కనపడుతోంది. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జైలుపాలు కాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ స్కాం గురించి ముందే తెలుసంటూ ఢిల్లీ హైకోర్టులో ఈడీ బాంబు పేల్చింది. కవిత బెయిల్ పిటిషన్లపై ఈడీ మంగళవారం వాదనలు వినిపించింది. కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సమయంలో ఆయన అధికారిక నివాసంలోనే తన బృందం సభ్యులు బుచ్చిబాబు, అభిషేక్, అరుణ్ పిళ్లైలను కవిత తన తండ్రికి పరిచయం చేసినట్లు ఈడీ తెలిపింది. కవిత పరిచయం చేసిన వారి నుంచి కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారని, ఆ తర్వాత బుచ్చిబాబు... సమీర్ మహేంద్రను కేసీఆర్‌కు పరిచయం చేసినట్లు చెప్పారు. ఈ కేసులో నిందితుడు మాగుంట రాఘవరెడ్డి దగ్గర పనిచేసే గోపీ కుమరన్.. ఈ మొత్తం విషయాలతో పాటు బుచ్చిబాబు, సమీర్ మహేంద్రుతో కేసీఆర్ మాట్లాడిన వివరాలను వాంగ్మూలంలో పొందుపర్చారని ఈడీ తెలిపింది. నగదు లావాదేవీలు.. ఆదాయం గురించి కూడా కేసీఆర్ వివరాలు తెలుసుకున్నారని తెలిపిందికవిత తన నాలుగు ఫోన్లలోని ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టు దృష్టికి ఈడీ తీసుకు వచ్చింది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. గోపికుమరన్ అనే నిందితుడు ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఈడీ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. కచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని, అందుకే కోర్టు ముందు పెట్టారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### బెయిల్‌పై తీర్పు రిజర్వ్

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వ్ చేశారు. బెయిల్ పిటిషన్లపై సోమవారం కవిత తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మంగళవారం దర్యాప్తు సంస్థల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు పూర్తయిన అనంతరం ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కవిత మొదట రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ చుక్కెదురు కావడంతో ఆమె హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు.

చైతన్యరథం

# పేదల పెన్నిధి ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను ఆయన అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్‌కట్ చేసి నివాళులర్పించారు. ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు... మహాపురుషులౌతారు... తరతరాలకి తరగని వెలుగౌతారు ఇలవేలుపులౌతారు. అన్న అభిముక్తికి నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్ అని పలువురు నేతలు కొనియాడారు.

**- రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంత్యుత్సవాలు**
**- పలుచోట్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు**
**- ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకం అంటూ కీర్తింపు**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి తీర్థయాత్ర స్థలంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు

### ఉమ్మడి కృష్ణా జిల్లాలో హోరెత్తిన జయంతి వేడుకలు

నందమూరి తారకరామారావు స్వగ్రామమైన కృష్ణా జిల్లా నిమ్మకూరులో 101వ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. విజయవాడ టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను పార్టీ నేతలు ఘనంగా నిర్వ హించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పేద ప్రజల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని నేతలు కీర్తించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వించిపేటలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైనార్టీ నేత ఎమ్మెస్ బేగ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మైనార్టీ సోదరులు పెద్దఎత్తున హాజరయ్యారు. మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా బంటుమిల్లిలో తెలుగుదేశం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని టీడీపీ నేత కాగిత కృష్ణప్రసాద్ కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లా ఐతవరంలో టీడీపీ నేతలు వసంత నాగేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి ఉన్నంత కాలం స్వర్గీయ ఎన్టీఆర్ ఖ్యాతి ఉంటుందని అన్నారు.

### ఉభయ గోదావరి జిల్లాల్లో తారకరాముడికి ఘన నివాళులు

పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద, బలహీన వర్గాల వ్యక్తులను రాజకీయాల్లోకి తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించి బీసీలకు రిజర్వేషన్ అమలు చేశారని గుర్తుచేశారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం.. కోటిపల్లి బస్టాండ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి.. తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. నిడదవోలులో శతజయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. కోనసీమ జిల్లా రావులపాలెంలో నేతలు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ముమ్మిడివరం నియోజవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### ఉత్తరాంధ్రలో ఘనంగా 101వ జయంత్యుత్సవాలు

విశాఖ బీచ్ రోడ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని మన్యం జిల్లా పార్వతీపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ బోనెల విజయచంద్ర అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తెలుగుదేశం కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. టెక్కలిలో టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు.

### గుంటూరు, పల్నాడు జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

గుంటూరులోని తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గళ్లా మాధవీ, మోహ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, దాసరి రాజా మాస్టారు తదితరులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేత చదలవాడ అరవింద బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్‌కట్ చేస్తున్న మాజీ మంత్రి నారాయణ తదితరులు

### ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో అభిమానుల నివాళి

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. తెలుగు వారి ఆత్మాభిమానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని బాపట్ల జిల్లా చీరాల టీడీపీ నేత ఎంఎం కొండయ్య అన్నారు. చీరాల టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు. నెల్లూరు నగరంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు బీద రవిచంద్రయాదవ్, మాజీమంత్రి పి. నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ అజీజ్ తదితరులు ఎన్టీఆర్ జయంత్యుత్సవాల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.

### మహానాయకుడిని స్మరించుకున్న రాయలసీమ గడ్డ

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కదిరి టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అలాగే అనంతపురం జిల్లా ఉరవకొండ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన నినాదం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని టీడీపీ నేతలు పేర్కొన్నారు.

వైఎస్సార్ జిల్లా కమలాపురం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కర్నూలు జిల్లాలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నంద్యాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను తెలుగుదేశం నేతలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేశారు.

సినీ, రాజకీయ జీవితంలో ఎన్టీఆర్‌కు ఎవరూ సాటి లేరని చిత్తూరు జిల్లా పలమనేరు టీడీపీ నేతలు కొనియాడారు. పట్టణంలోని టీడీపీ కార్యలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా నాయుడుపేట టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీనియర్ కార్యకర్తలను సన్మానించారు.



ఛార్లెట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు



టీడీపీ వీరాభిమాని గోనుగుంట్ల కోటేశ్వరరావు నివాళి



అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలం, పత్తేపురం గ్రామంలో

చైతన్యరథం

# మహనీయుని స్మరణలో ఘనంగా 101వ జయంతి వేడుకలు


తంబళ్లపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు


కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళి


తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్‌కట్ చేసి నివాళులర్పించిన దాసరిపల్లి జయచంద్రారెడ్డి తదితరులు


రాజంపేటలో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సుగవాసి బాలసుబ్రమణ్యం, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు


బుట్టాయగూడెంలో బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


పుంగనూరులో ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన పార్టీ శ్రేణులు


రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు


ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


ఒంటిమిట్టలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, వీరాంజనేయరెడ్డి, నామాల వెంకటయ్య, డీలర్ రామసుబ్బారెడ్డి, సాదు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, ఆలూరు వెంకటసుబ్బయ్య తదితరులు ఘనంగా నివాళులర్పించారు.


పెద్దమండెంలో నానబాల ప్రసాద్, కాలేషా ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు


ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పళ్ళు పంపిణీ చేసిన టీడీపీ శ్రేణులు


రైల్వే కోడూరులో రాఘవరాజుపురం పార్టీ కార్యలయం నందు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి తదితరులు కేక్ కట్ చేసి నివాళులర్పించారు.


మంత్రాలయంలో టీడీపీ పార్టీ కార్యలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# యుగపురుషుడికి వాడవాడలా ఘన నివాళి


నిడదవోలు నియోజకవర్గం వేలువెన్ను గ్రామంలో అభిమానుల నివాళి


కడపలో పుత్తా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో నేతల నివాళులు


కమలాపురంలో మల్లేల లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్


దుగ్గిరాలలో ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించిన చింతమనేని ప్రభాకర్


పెదనలో కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళి


జంగారెడ్డిగూడెంలో సాయిల సత్యనారాయణ, పొల్నాటి సత్యనారాయణ ఎన్టీఆర్‌కి నివాళి


ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో ఎన్టీఆర్‌కి జయంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసిన టీడీపీ నేతలు లాలం రాజు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, రాజాన విజయ్, యాంద్రా అప్పలనాయుడు తదితరులు


దేవాలంపేటలో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నేతలు


సోమల మండలం కందూరు పంచాయతీలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


పులిచర్ల మండలంలో ఎన్టీఆర్‌కి ఘనంగా నివాళులర్పించిన నేతలు


గుర్రంకొండలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించిన నేతలు


అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, వెంకట శివుడు యాదవ్, దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ తదితరులు


బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో టీడీపీ-జనసేన నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు



శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో ఎన్టీఆర్, బుడ్డా వెంగళ రెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు

# ఓ కర్మయోగి ఇవే మా ఘన నివాళ్లు



నెల్లూరు జిల్లా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, రంగన్నగూడెంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న చెన్నుపాటి శ్రీనివాసరావు



కనిగిరి నియోజకవర్గం, వెలగండ్ల మండలంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం



నందిగామ నియోజకవర్గంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలు



జగ్గయ్యపేట నియోజకవర్గం శ్రీరాం తాతయ్య నివాసంలో టీడీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించిన టీడీపీ విజయవాడ పార్లమెంట్ నాయకులు, కార్యకర్తలు.. కేక్ కట్ చేసిన మాజీ మేయర్ కోనేరు శ్రీధర్



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన టీడీపీ నేతలు



అనపర్తి మండలం రామవరంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులర్పించిన ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు



గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతిని ఘనంగా నిర్వహించి.. కేక్ కట్ చేస్తున్న మైలవరం కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్



గోపాలపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మద్దిపాటి వెంకట రాజు అధ్యక్షతన జరిగిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు



రామచంద్రాపురంలో టీడీపీ అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ ఆధ్వర్యంలో వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



విజయవాడలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్, ముప్పా వెంకటేశ్వరావు, కార్పొరేటర్ ఉమ్మడి చంటి తదితరులు



పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు ఏవీ రమణ తదితరులు

# ఓ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ.... జయహో



రాజమహేంద్రవరంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ



ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర తారకరాముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు అధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్యోతుల నెహ్రూ



ప్రకాశం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించిన టీడీపీ నేతలు



గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ఎన్టీఆర్ ఫోటోకు పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు.



పామూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు



హనుమంతునిపాడు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు సత్యారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి



ఆదోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆదోని టీడీపీ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి పార్థసారథి, జిల్లా నాయకులు భూపాల్ చౌదరి



పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ..మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు



వినుకొండ పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్ అధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నందమూరి తారక రామారావు 101 జయంతి ఉత్సవాలు



పెనుకొండ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వనమాడి కొండబాబు అధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు



జగ్గంపేట నియోజకవర్గంలో టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు.



నెల్లూరు రూరల్ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

చైతన్యరథం

# ఎన్టీఆర్ జీవితమే ఒక చరిత్ర

- శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): తెలుగుజాతి చరిత్రలో నందమూరి తారకరామారావు పేరు చిరస్మరణీయం అని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా, సినీ రంగంలో [illegible]



[illegible]

## మండపేటలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు [illegible]



# చరిత్రకారుడు ఎన్టీఆర్

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజప్ప



పెద్దాపురం (చైతన్యరథం): [illegible]



[illegible] టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ [illegible] ఎమ్మెల్యే అభ్యర్థి [illegible] నాగేశ్వరరావు, టీడీపీ నేతలు

# ఎన్టీఆర్ ఓ నిత్య స్ఫూర్తి ప్రదాత

- గొల్లపూడిలో దేవినేని ఉమా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

మైలవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 101 వ జయంతిని [illegible]



[illegible]

# తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నతవ్యక్తి "ఎన్టీఆర్"

- నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి

కాకినాడ రూరల్ (చైతన్యరథం): తెలుగుజాతి గర్వించదగ్గ [illegible]



[illegible]



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## నేడు హైదరాబాద్‌కు చంద్రబాబు

పోలింగ్ అనంతరం విదేశాలకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఉదయం 8:30కి శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అనంతరం జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళతారు.

## తెలుగుజాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

- పాలకుడంటే ప్రజలకు సేవకుడని చాటిచెప్పిన నాయకుడు
- 101వ జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళులు

- వివరాలు 2లో..



## ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

- ఆయన కలలు కన్న సమాజం కోసం నిరంతరం పని చేస్తాం
- ప్రధాని మోదీ నివాళి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడ్ని స్మరించుకుంటున్నాం.

2

## కలిసి పనిచేద్దాం: బాబు

### కీలకమైన ఈవీఎం ఓట్లు, వీవీ ప్యాట్ల లెక్కింపు:

# కౌంటింగ్ ఏజెంట్ల గురుతర బాధ్యతలు

- ఈవీఎంలో పోలైన ఓట్లు, ఫామ్ 17 సీలో నమోదైన ఓట్లను సరిచూసుకోవాలి
- ప్రతి రౌండ్‌లో అభ్యర్థులవారీగా వచ్చిన ఓట్ల వివరాలను కౌంటింగ్ ఏజెంట్లు భద్రపరచాలి
- కౌంటింగ్‌లో ఎదురయ్యే సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- సరైన అభ్యంతరాలుంటే రీ కౌంటింగ్, రెండవ రీ కౌంటింగ్ అడగవచ్చు
- అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా తక్కువ ఉంటే జాగ్రత్తగా వ్యవహరించాలి

3

## పొలిటికల్ పెన్‌కౌంటర్



నగరి నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించడానికి ప్రయత్నిస్తున్న రోజా ఈసారి తుక్కుతుక్కుగా ఓడిపోవడం ఖాయమనే విషయం పోలింగ్ రోజే క్లారిటీ వచ్చేసింది. తనను ఓడించడానికి తన పార్టీ నాయకులే పనిచేశారని రోజా బాహాటంగా చెప్పుకోవడం.. ఓటమిని అంగీకరించడమే!

స్థంభించెను నగరిలో
వైసీపీ ఫ్యానుగాలి..!
గిర్రున తిరిగింది చూడు
గెలుపువైపు హోరు'గాలి'!!

వైసీపీ ఫైరుబ్రాండు
వణుకుతోంది కంఠస్వరం!
అదుపులేని నోటికి
పడనుందిక పెద్దతాళం!!

అందగానె జుత్తుపట్టు
అందకుంటె కాళ్లుపట్టు!
తారుమారు రోతమ్మకు
కీలెరిగి వాతపెట్టు!!

తన పార్టీ ఫ్యానుగాళ్లె
తవ్విరంట గోతులు?
ఏడ్వలేక నవ్వినట్టు
ఫైరుబ్రాండు చేష్టలు!!

-మహాదేవ

## ఎన్టీయార్‌కు భారత రత్న ప్రకటించాలి

- సీఎస్‌ను తొలగించి సీబీఐతో విచారణ చేయించాలి
- కేంద్ర పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ జరపాలి
- టీడీపీ ఎంపీ కనకమేడల డిమాండ్

- వివరాలు 6లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో కేసీఆర్‌కు చిక్కులు తప్పవా?

- వివరాలు 9లో..

## కేసీఆర్‌కు ముందే తెలుసు!

- ఢిల్లీ మద్యం కేసులో అనూహ్య మలుపు
- హైకోర్టులో బాంబు పేల్చిన ఈడీ

9

## కంబోడియా బాధితులను వెనక్కి రప్పించండి

- అక్కడ చిక్కుకున్న యువకులను రాష్ట్రానికి తీసుకురావాలి
- తగిన చర్యలు తీసుకోవాలంటూ సీఎస్‌కు చంద్రబాబు లేఖ



- వివరాలు 3లో..

## యుగానికి ఒక్కడు.. ఎన్టీఆర్

- పేదల దేవుడు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు
- జయంతి వేడుకల్లో నేతల నివాళి
- ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

- వివరాలు 5లో..

## జవహర్‌రెడ్డిది.. అత్యంత భారీ భూ దోపిడీ

- మూర్తియాదవ్

- వివరాలు 8లో..

### చంపే ఉద్దేశంతో దాడి చేసినా

## హత్యాయత్నం సెక్షన్ పెట్టరా?

మంగళగిరి రూరల్ ఎస్ఐ తీరుపై డీజీపీకి వర్ల రామయ్య లేఖ



7

## సజ్జలవి పిచ్చి ప్రేలాపనలు

- వైసీపీ దుకాణం బంద్
- జగన్ పాలనలో వ్యవస్థల విధ్వంసానికి మాచర్లే ఉదాహరణ
- అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి అధికారంలోకి రాబోతోంది
- వైసీపీ నేతలు ఏ కలుగులో దాక్కున్నా వదలం
- చేసిన అరాచకాలన్నింటికీ మూల్యం చెల్లించక తప్పదు
- ధ్వజమెత్తిన మాజీమంత్రి దేవినేని



7